Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com సోమవారం 21 ఏప్రిల్ 2025 సంపుటి :2 సంచిక: 207 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-

## ఇది మాటల ప్రభుత్వమే తప్ప
# చేతల ప్రభుత్వం కాదు..
## రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా పడకేసింది

### కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ కవిత ధ్వజం

తెలంగాణవీణ



సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ కేసులు నమోదు చేస్తే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆందోళనకు పిలుపునిచ్చిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం కనీసం స్పందించలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు.

మిగతా 2 లో

## ఆనవాళ్లు చెరిపేస్తామనడం
# అనాగరిక చర్య..
## అధికారం ఎవరికీ శాశ్వతం కాదు.



హైదరాబాద్ : తెలంగాణవీణ

పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఆనవాళ్లు చెరిపేస్తామనడం అనాగరిక చర్య అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంచి పనులను ఆదరించాలి.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పటోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభలో కేటీఆర్ ప్రసంగించారు.ఇవాళ నష్టపోయింది కేసీఆర్, టీఆర్ఎస్ పార్టీ కాదు. ఇప్పుడిప్పుడే అర్థం అవుతుంది ప్రజలకు. ఔటర్ లోపల కాంగ్రెస్, బీజేపీ ఎత్తుగడలకు ప్రజలు మోసపోలేదు. బీఆర్ఎస్ పార్టీని గెలిపించారు. కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు ఇవ్వలేదు. గోషామహల్ కూడాపోయేది కాదు.. ఆగమాగం వల్లే పోయింది. ప్రజలు ఎప్పుడైనా మంచి పనులను ఆదరిస్తారు అని కేటీఆర్ పేర్కొన్నారు.తులం బంగారం కోసం ఆడబిడ్డలు ఆశపడ్డారు. రైతుబంధు రూ. 15 వేలు అని చెప్పేసరికి రైతులు కూడా ఆశపడ్డారు. రూ. 2 లక్షల రుణాల వరకు మాఫీ చేస్తామని చెప్పేసరికి ఆశపడ్డారు. రూ. 4 వేల పెన్షన్ ఇంటికి ఇద్దరికి ఇస్తామని చెప్పేసరికి ఆశపడ్డారు. తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు నింపుతానని రాహుల్ గాంధీ అశోక్ నగర్‌లో ఫోజులు కొట్టి చెప్పేసరికి.. మనం ఇచ్చిన 1 లక్షా 60 వేల ఉద్యోగాలు మరిచిపోయారు. పిల్లలు కూడా కొంత టెంప్ట్ అయ్యారు. 420 వాగ్దానాలు చేసి మోసం చేశారు కాంగ్రెసోళ్లు. డిక్లరేషన్ల పేరిట మోసం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తినే పల్లెంలో మన్ను పోసుకున్నట్టు అయింది.

మిగతా 4లో

● కాంగ్రెస్, బీజేపీ ఎత్తుగడలకు ప్రజలు మోసపోలేదు. ● మేం పదేండ్ల ఉన్నాం.. ● ఆనవాళ్లు చెరిపేస్తాం అనలేదు. ● 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అన్నారు.. ● 500 రోజుల తర్వాత కూడా ● ఏ ఒక్క హామీ అమలు కాలేదు ● బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

## షేక్ హసీనా కోసం ఇంటర్ పోల్ సాయం కోరిన
# బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం
### పదవి కోల్పోయి భారత్ లో ఆశ్రయం పొందిన షేక్ హసీనా

మాజీ ప్రధానిని స్వదేశానికి రప్పించేందుకు బంగ్లా ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం

12 మందిపై రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వాలని ఇంటర్ పోల్ కు విజ్ఞప్తి

తెలంగాణవీణ



మిగతా 2 లో

## ఇలాగైతే పార్లమెంటును మూసేయవచ్చంటూ
# బీజేపీ ఎంపీల వ్యాఖ్య..
## తమకు సంబంధం లేదన్న ఆ పార్టీ చీఫ్ నడ్డా

సుప్రీంకోర్టుపై కొనసాగుతున్న బీజేపీ ఎంపీల దాడి

అత్యున్నత న్యాయస్థానంపై బీజేపీ నేతలు నిషికాంత్ దూబే, దినేశ్ శర్మ విమర్శలు

అవి వారి వ్యక్తిగత వ్యాఖ్యలని..

వాటితో పార్టీకి సంబంధం లేదన్న నడ్డా

తెలంగాణవీణ



మిగతా 2 లో

## నేను మర్యాదగా మాట్లాడే
# మూడ్‌లో లేను..
## జమ్ము సీఎం ఒమర్ అబ్దుల్లా అసహనం

న్యూఢిల్లీ: తెలంగాణవీణ



బ్లడీ షిట్ షో అంటూ ఢిల్లీ విమానాశ్రయ సేవలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసహనం వ్యక్తం చేశారు. పరుష పదజాలం ఉపయోగించినందుకు ఎక్స్‌క్యూజ్ చేయాలని, ప్రస్తుతం మర్యాదగా మాట్లాడే మూడ్‌లో లేనంటూ తనకు కలిగిన అసౌకర్యంపై ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

మిగతా 2 లో



# వక్ఫ్ ఆస్తులు కొల్లగొట్టిన బడా చోర్ నేతలకు రేవంత్ మద్దతు ఇస్తున్నారు:

వక్ఫ్ బిల్లుకు వ్యతిరేక ఆందోళనల వెనుక కాంగ్రెస్ హస్తం ఉందని ఆరోపణ

వక్ఫ్ ఆస్తులను మజ్లిస్ పార్టీ దోచుకుందని వ్యాఖ్యలు

మత కల్లోలాలు జరగాలని కాంగ్రెస్ చూస్తోందని

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం

తెలంగాణవీణ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. వక్ఫ్ ఆస్తులు కొల్లగొట్టిన బడా చోర్ నేతలకు రేవంత్ రెడ్డి మద్దతు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళనల వెనుక కాంగ్రెస్ హస్తం ఉందని ఆరోపించారు. మత కల్లోలాలు జరగాలని కాంగ్రెస్ చూస్తోందని మండిపడ్డారు. వక్ఫ్ ఆస్తులను మజ్లిస్ పార్టీ దోచుకుందని, వక్ఫ్ భూములతో ముస్లింలకు ఏం లాభం చేకూర్చారో చెప్పాలని బండి సంజయ్ నిలదీశారు. మరోవైపు, సీఎం రేవంత్ రెడ్డి జపాన్ లో పర్యటిస్తుండడం పట్ల బండి సంజయ్ విమర్శనాస్త్రాలు సంధించారు. అకాల వర్షాలతో రైతులు కష్టాల్లో ఉంటే రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలా? అని మండిపడ్డారు. లక్ష కోట్లు తెస్తామని చెప్పడమే తప్ప ఎక్కడా ఆచరణలో కనిపించడం లేదని విమర్శించారు.



## వలసదారులు భయపడొద్దంటూ అమెరికాలో భారీ ఎత్తున
# నిరసన ప్రదర్శనలు

అమెరికాలో అధ్యక్షుడు ట్రంప్ కు వ్యతిరేకంగా మళ్లీ నిరసనలు

న్యూయార్క్ గ్రంథాలయం వద్ద ప్రజల ఆందోళన

వలస విధానాలు, బహిష్కరణలపై తీవ్ర వ్యతిరేకత

'అమెరికాలో రాజులు లేరు' అంటూ నినాదాలు

తెలంగాణవీణ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలన తీరుపై ఆ దేశ ప్రజలు మరోసారి తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. దేశంలోని పలు నగరాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఖ్యంగా న్యూయార్క్ నగరంలో ఈ నిరసనలు ఎక్కువగా కనిపించాయి.

మిగతా 2 లో

## ఆర్టీసీలో 3038 ఉద్యోగాల భర్తీ..
# త్వరలో నోటిఫికేషన్:
## మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణవీణ



హైదరాబాద్: త్వరలోనే ఆర్టీసీలో 3038 ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభిస్తుండడంతో హర్షం వ్యక్తం చేశారు.

మిగతా 2 లో



## సోనియా, రాహుల్ పై
# ఈడీ చార్జిషీట్...

తెలంగాణవీణ

యంగ్ ఇండియన్ సంస్థ షేర్లు, ఆస్తులు లేదా లాభాలను ఎవ్వరూ తీసుకోలేదని, బదిలీ కూడా చేసుకోలేదని వెల్లడి బీజేపీ అబద్దాలు చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందన్న ఖర్గేకాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లను నేషనల్ హెరాల్డ్ కేసు

మిగతా 4లో

ఎవరిపై కేసులు నమోదు చేసినా భయపడేది లేదని స్పష్టీకరణ

ప్రతీకార రాజకీయాల్లో భాగంగానే ఈడీ చార్జిషీటులో సోనియా, రాహుల్ పేర్లు పెట్టారన్న ఖర్గే

## మాజీ ఎమ్మెల్యే చందర్ ని సన్మానించిన మున్నూరు కాపు సంఘం నాయకులు

గోదావరిఖని ఏప్రిల్ 20 (తెలంగాణవీణ ప్రతినిధి):-

మున్నూరు కాపు సంఘం కుల పెద్దలు హైదరాబాదులోని మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ని ఆత్మీయ సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కుల సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య, ప్రధాన కార్యదర్శి వైద్యం వెంకటేశ్వర్లు,అధికార ప్రతినిధి,ఉపాధ్యక్షులు పెంట రాజేష్, ఉపాధ్యక్షులు ఇసంపెల్లి వెంకన్న,ఆర్గనైజింగ్ సెక్రటరీ కస్తూరి, విశాల్ తో పాటు కుల సంఘం నాయకులు ప్రసాద్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## యువత క్రీడల్లో రాణించాలి..

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట ఏప్రిల్ 20 తెలంగాణవీణ ప్రతినిధి

యువత చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, ఆదివారం నాడు రామన్నపేట మండల కేంద్రంలోని నిర్వహించిన %ౌూ% క్రికెటర్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేసినరు రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన మోటే శీను కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు






## నిత్యవసర వస్తువులు క్వింటాల్ బియ్యం అందించిన కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల)

సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు

రామన్నపేట ఏప్రిల్ 20

తెలంగాణవీణ ప్రతినిధి

యువత ఆన్లైన్ గేమ్ కు చాలా దూరంగా ఉండాలని ఇటీవల ఆన్లైన్ గేమ్ ఆడి 25 లక్షలు పోగొట్టుకొని మరణించిన కుటుంబానికి అండగా ఉంటామని నిత్యవసర వస్తువులు క్వింటాల్ బియ్యాన్ని అందజేసిన సర్దార్ సర్వాయి పాపన్న యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల)



## రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో పెట్టుబడులకు వరద..

### -దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి..

దేవరకద్ర, ఏప్రిల్ 20 (తెలంగాణవీణ న్యూస్)



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో పెట్టుబడులకు వరద కొనసాగుతుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. రేవంతన్న అడుగు పెడితే పెట్టుబడుల జాతర అని ఆయన అన్నారు. కేవలం రెండు రోజుల్లోనే 11 వేల 62 కోట్ల పెట్టుబడులు ముఖ్యమంత్రి సాధించారన్నారు. ప్రజా పాలనలో ప్రగతి పథంలో సాగుతున్న తెలంగాణలో పెట్టుబడులకు జపాన్ లోని అన్ని కంపెనీలు ఎంతో ఆసక్తి చూపిస్తున్నా యన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు జపాన్ దిగ్గజాలు ఆరాటపడు తున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరుకు అక్కడి కంపెనీలు ఫిదా అవుతున్నాయన్నారు. ఏఐ డేటా సెంటర్ హబ్ గా హైదరాబాద్ త్వరలో మారబో తుందని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు..

# ఏకం కానున్న థాక్రే సోదరులు!

రెండు దశాబ్దాల తర్వాత ఉద్ధవ్, రాజ్ థాక్రేల కలయికపై ఊహాగానాలు

మరాఠీ సంస్కృతి, రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఇరువురు నేతల వ్యాఖ్యలు

బీఎంసీ ఎన్నికల నేపథ్యంలో పరిణామాలపై రాజకీయ పార్టీల ఆసక్తి

తెలంగాణవీణ

మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. సుమారు రెండు దశాబ్దాల క్రితం విడిపోయిన థాక్రే సోదరులు, శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) చీఫ్ రాజ్ థాక్రే మళ్లీ కలిసే అవకాశాలున్నాయనే ప్రచారం జోరందుకుంది. మరాఠీ సంస్కృతి, రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని ఇరువురు నేతలు వేర్వేరు ఖసందర్భాల్లో వ్యాఖ్యానించడం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది.రాష్ట్ర ప్రయోజనాల కోసం విభేదాలు పక్కన పెట్టడానికి సిద్ధంగా ఉన్నానని రాజ్ థాక్రే పేర్కొన్నారు. "మా మధ్య ఉన్నవి చిన్న విభేదాలే. మహారాష్ట్ర ప్రయోజనాల ముందు ఇవి చాలా చిన్నవి. మేం కలవడం కష్టమేమీ కాదు. అందుకు సంకల్పం ఉండాలి" అని ఆయన అన్నారు. అయితే, కలయికకు ఉద్ధవ్ థాక్రే ఓ షరతు విధించారు. "చిన్నచిన్న గొడవలు పక్కన పెట్టడానికి నేను సిద్ధం. కానీ, ఒకరోజు మద్దతిచ్చి, మరుసటి రోజు వ్యతిరేకించి, ఆపై రాజీ పడే ద్వంద్వ వైఖరి పనికిరాదు. మహారాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా వారితో కలిసేది లేదు" అని స్పష్టం చేశారు. రాజ్ థాక్రే ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోదీకి మద్దతు ప్రకటించిన నేపథ్యంలో ఉద్ధవ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత



సంతరించుకున్నాయి.థాక్రే సోదరుల కలయికను బీజేపీ, కాంగ్రెస్ స్వాగతించాయి. అయితే, వారు కలిసినా రాబోయే బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికల్లో తమ కూటమిని ఓడించలేరని బీజేపీ నేత, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) నేతలు కూడా ఈ కలయికను సానుకూలంగా చూస్తున్నారు. థాక్రే సోదరులు ఏకమైతే బీఎంసీ ఎన్నికల్లో బీజేపీకి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలో జరగనున్న బీఎంసీ ఎన్నికల నేపథ్యంలో ఈ పరిణామాలు మహారాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

### ఇలాగైతే పార్లమెంటును మూసేయవచ్చంటూ

## బీజేపీ ఎంపీల వ్యాఖ్య..

మొదటి పేజీ తరువాయి

సుప్రీంకోర్టుపై బీజేపీ నేతల దాడి కొనసాగుతోంది. ఆ పార్టీ ఎంపీలు నిషికాంత్ దూబే, దినేశ్ శర్మ చేసిన సంచలన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందించారు. అవి వారి వ్యక్తిగత అభిప్రాయాలని, పార్టీకి ఏమాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. "న్యాయ వ్యవస్థ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై నిషికాంత్ దూబే, దినేశ్ శర్మ చేసిన వ్యాఖ్యలతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదు. అవి వారి వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే. వాటిని సమర్థించడం కానీ, అంగీకరించడం కానీ చేయబోం. వారి వ్యాఖ్యలను పార్టీ పూర్తిగా ఖండిస్తోంది" అని నడ్డా ఎక్స్ ద్వారా స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి వ్యాఖ్యలు చేయవద్దని పార్టీ నేతలను ఆదేశించినట్టు తెలిపారు. న్యాయ వ్యవస్థను బీజేపీ గౌరవిస్తుందని నడ్డా పునరుద్ఘాటించారు. భారత ప్రజాస్వామ్య నిర్మాణంలో అది అంతర్గత భాగమని నడ్డా చెప్పారు. భారత రాజ్యాంగాన్ని కాపాడటంలో అవి బలమైన పునాదులని వివరించారు.బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే శనివారం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టే చట్టాలు చేస్తే ఇక పార్లమెంటుతో పనేముందని, దానిని మూసుకోవడం మేలని ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. అంతేకాదు, దేశంలో పౌరయుద్ధం సంభవిస్తే అందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖన్నానే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ ఎంపీ దినేశ్ శర్మ మాట్లాడుతూ.. పార్లమెంటును కానీ, రాష్ట్రపతిని కానీ ఎవరూ ఆదేశించలేరని పేర్కొన్నారు. "భారత రాజ్యాంగం ప్రకారం.. లోక్‌సభను కానీ, రాజ్యసభను కానీ, అధ్యక్షుడిని కానీ ఎవరూ నిర్దేశించలేరు. ఎందుకంటే రాష్ట్రపతే సుప్రీం" అని శర్మ పేర్కొన్నారు. కాగా, ఇటీవల ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ కూడా న్యాయవ్యవస్థపై విరుచుకుపడ్డారు.

### ఆర్టీసీలో 3038 ఉద్యోగాల భర్తీ..

## త్వరలో నోటిఫికేషన్:

మొదటి పేజీ తరువాయి

ం 3038 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ఇప్పటికే అనుమతిచ్చిందని త్వరలోనే నోటిఫికేషన్ వేసి సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాలను భర్తీ చేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన, ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నదని చెప్పారు. దీని ద్వారా ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని వెల్లడించారు. ఇప్పటి వరకు ఆర్టీసీ బస్సుల్లో 165 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, వారు రూ.5500 కోట్లు ఆదా చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మహాలక్ష్మి కోసం కొత్త బస్సులను కొనుగోలు చేశామని, ఇప్పుడు ఉద్యోగాల భర్తీకి ఆర్టీసీ సన్నద్ధం అయిందని పేర్కొన్నారు.

**మొత్తం ఉద్యోగాలు- 3038**

డ్రైవర్-2000,శ్రామిక్-743,డిప్యూటీ సూపరింటెంట్ (ట్రాఫిక్)- 84,డిప్యూటీ సూపరిండెంట్ (మెకానికల్)- 114,డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్- 25,అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్- 18,అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్)- 23,సెక్షన్ ఆఫీసర్ ( సివిల్)- 11అకౌంట్ ఆఫీసర్స్- 6,మెడికల్ ఆఫీసర్స్ జనరల్- 7,మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్- 7ఈ పోస్టులను త్వరలోనే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనుంది. ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వం లో నిరుద్యోగులకు పెద్ద పీఠ వేస్తూ దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లు క్యాలండర్ ప్రకారం విడుదల చేయనుందని, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ జరుగుతుండడంతో సీఎం రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.ఖఎ

మొదటి పేజీ తరువాయి

### ఇది మాటల ప్రభుత్వమే తప్ప

## చేతల ప్రభుత్వం కాదు..

ఖమ్మం జిల్లాలో ఉప ముఖ్యమంత్రితో పాటు ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ కూడా వడగండ్ల వాన వల్ల జరిగిన పంట నష్టంపై సమీక్షించలేదని మండిపడ్డారు.రాష్ట్రవ్యాప్తంగా వరి ధాన్యం తడిసిపోయి, మామిడి పూత రాలిపోయి రైతులు కష్టాల్లో ఉంటే కనీసం సమీక్షించే తీరికలేదని అన్నారు. రైతులు ఇంత కష్టంలో ఉంటే ప్రభుత్వ నాయకులు వారిని పలకరించిన పాపాన పోలేదని అన్నారు. ఇంతటి దౌర్భాగ్యమైన స్థితి ఎప్పుడూ లేదని పేర్కొన్నారు. జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి వర్షాలపై కనీసం రెవెన్యూ అధికారులతో కూడా మాట్లాడలేదని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా పడకేసిందని మండిపడ్డారు. వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రతి ఎకరానికి రూ.20వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఒకరి మీద ఒకరు ఆధిపత్యం చెలాయించుకునే ప్రయత్నం చేయడం తప్ప ప్రజల సమస్యల గురించి పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. కమ్యూనిస్టు పార్టీలో కూడా ప్రభుత్వాన్ని నిలదీయకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని.. ప్రజలు వెళ్లాలంటేనే భయపడుతున్నారని తెలిపారు. రైతు భరోసా సగం మందికి రానేలేదని గుర్తుచేశారు. రైతు రుణమాఫీ సంపూర్ణంగా చేశామని ప్రభుత్వం అబద్ధాలు చెబుతున్నదని.. 60 శాతం మందికి రుణమాఫీ కాలేదని పేర్కొన్నారు. రైతు కూలీలకు ఇస్తామన్న ఆత్మీయ భరోసా డబ్బులు ఇవ్వనేలేదని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే భక్త రామదాసు ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించి 60 వేల ఎకరాలకు నీళ్లు అందించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా ఒక కొత్త ప్రాజెక్టు చేపట్టలేదని విమర్శించారు. పథకాలు కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయని మండిపడ్డారు. ఇది మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని తేలిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మన్ననలను కోల్పోయిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తిరోగమన దిశలో పయనిస్తున్నదని వ్యాఖ్యానించారు. ఎక్కడికక్కడ ప్రభుత్వ పెద్దలను, కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని సూచించారు.

### నేను మర్యాదగా మాట్లాడే

## మూడ్‌లో లేను..

మొదటి పేజీ తరువాయి

ఇంతకూ ఏం జరిగిందంటే.. శనివారం రాత్రి సీఎం ఒమర్ అబ్దుల్లా ఇండిగో విమానంలో జమ్ము నుంచి ఢిల్లీకి బయలుదేరారు. ఈ క్రమంలో ఢిల్లీలో వాతావరణం అనుకూలించకపోవడం, విమానాశ్రయంలో రద్దీ ఎక్కువగా ఉండటంతో ఆ విమానాన్ని దారిమళ్లించారు. మూడు గంటల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టిన విమానం.. రాత్రి ఒంటి గంట సమయంలో రాజస్థాన్‌లోని జైపూర్‌లో దిగింది. మరో రెండు గంటల తర్వాత అంటే ఆదివారం తెల్లవారుజామున 3 గంటల తర్వాత ఢిల్లీకి చేరుకున్నారు. అయితే విమానం ఆలస్యం కావడంపై ఒమర్ అబ్దుల్లా ఫైర్ అయ్యారు. ఢిల్లీ విమానాశ్రయం బ్లడీ షిట్ అంటూ పరుష పదజాలంతో ఆగ్రహం వ్యక్తంచేశారు.జమ్ము నుంచి ఢిల్లీకి బయలుదేరిన విమానం దాదాపు మూడు గంటల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఢిల్లీ విమానాశ్రయంలో దిగాల్సిన విమానం.. జైపూర్‌లో ల్యాండ్ అయింది. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో నేను విమానం మెట్లపై నిలుచుని మాట్లాడుతున్నా. స్వచ్ఛమైన గాలిని పొందుతున్నా. ఇక్కడి నుంచి ఎప్పుడు బయలుదేరుతామో నాకు తెలియదు అంటూ ట్వీట్ చేశారు. తెల్లవారుజామున 3 గంటల తర్వాత ఢిల్లీకి చేరుకున్నట్లు మరోసారి ఎక్స్‌లో పోస్టుచేశారు.కాగా, గత వారం రోజులుగా ఢిల్లీలో వాతావరణం అనుకూలించకపోవడంతో ఎయిర్‌పోర్టులో విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. కొన్ని విమాన సర్వీసులను దారిమళ్లిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతికూల వాతావరణం కారణంగా సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయంటూ ఢిల్లీ విమానాశ్రయం ఆదివారం ఉదయం ప్రయాణికులకు ఓ సలహా జారీ చేసింది. సర్వీసుల షెడ్యూల్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించింది.

### వలసదారులు భయపడొద్దంటూ అమెరికాలో భారీ ఎత్తున

## నిరసన ప్రదర్శనలు

మొదటి పేజీ తరువాయి

న్యూయార్క్‌లోని ప్రధాన గ్రంథాలయం వెలుపల పెద్ద సంఖ్యలో గుమిగూడిన ఆందోళనకారులు, ట్రంప్ పాలనను వ్యతిరేకిస్తూ గళమెత్తారు. 'అమెరికాలో రాజులు ఎవరూ లేరు', 'ఈ దౌర్జన్యాన్ని ఎదిరించండి' వంటి నినాదాలతో తమ నిరసన తెలిపారు. ముఖ్యంగా, తాత్కాలిక వలసదారులకు కల్పించిన చట్టపరమైన నివాస హోదాను రద్దు చేయడం మరియు వారిని దేశం నుంచి బహిష్కరించే ప్రభుత్వ నిర్ణయాలపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఎలాంటి భయం లేదు.. వలసదారులకు స్వాగతం' అంటూ వలసదారులకు మద్దతుగా నినాదాలు చేశారు.ట్రంప్ పాలన రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా సాగుతోందని నిరసనకారులు ఆరోపించారు. అధ్యక్షుడు ట్రంప్ తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా, ఇటీవల ఎఫ్-1 విద్యార్థి వీసా గడువు ముగిసినా అమెరికాలోనే ఉంటున్న పాలస్తీనా విద్యార్థిని లెకా కోర్డియాను అధికారులు అరెస్టు చేయడాన్ని, అలాగే మరో పాలస్తీనా విద్యార్థిని విడుదల చేయాలని కోరుతూ చేసిన డిమాండ్లను కూడా కొందరు ఆందోళనకారులు ప్రస్తావించారు.అమెరికాలో ట్రంప్ విధానాలపై ప్రజల నుంచి నిరసనలు వ్యక్తమవడం ఇదే తొలిసారి కాదు. ఆయన పాలన పట్ల అసంతృప్తితో ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా పలుమార్లు ఆందోళనలు జరిగాయి. కొద్ది కాలం క్రితం 'హ్యాండ్సాఫ్' పేరిట 50 రాష్ట్రాల్లోని దాదాపు 1,200 ప్రాంతాల్లో పౌర హక్కుల సంఘాలు, కార్మిక సంఘాలు, ఎల్‌జీబీటీక్యూ సంస్థలు, న్యాయవాద సంఘాలు, సీనియర్ సిటిజన్లు, ఎన్నికల సంస్కరణల సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున శాంతియుత నిరసన ప్రదర్శనలు జరిగిన విషయం తెలిసిందే.

### షేక్ హసీనా కోసం ఇంటర్ పోల్ సాయం కోరిన

## బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను స్వదేశానికి రప్పించేందుకు ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న హసీనాను అప్పగించాలంటూ ఇప్పటికే పలుమార్లు భారత్‌ను కోరిన బంగ్లాదేశ్... తాజాగా అంతర్జాతీయ పోలీసు సంస్థ (ఇంటర్‌పోల్) సహాయాన్ని అర్థించింది. హసీనాతో పాటు మరో 11 మందిపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని బంగ్లాదేశ్ ఇంటర్‌పోల్‌కు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.గతేడాది ఆగస్టులో బంగ్లాదేశ్‌లో తీవ్ర హింసాత్మక ఘటనలు చెలరేగిన నేపథ్యంలో షేక్ హసీనా ప్రధాని పదవి నుంచి వైదొలగి, పొరుగున ఉన్న భారతదేశానికి వచ్చారు. అప్పటి నుంచి ఆమె ఇక్కడే ఉంటున్నారు. ఆమె అధికారం కోల్పోయిన తర్వాత, కొత్తగా ఏర్పడిన మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం హసీనాపై వందలాది కేసులు నమోదు చేసింది. ఈ కేసుల్లో విచారణ నిమిత్తం ఆమెను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ దర్యాప్తు సంస్థలు, న్యాయస్థానాలు కోరుతున్నాయి.ఈ క్రమంలోనే, బంగ్లాదేశ్ నేషనల్ సెంట్రల్ బ్యూరో (ఎన్సీబీ) తాజాగా ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించినట్లు అక్కడి స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. మాజీ ప్రధాని షేక్ హసీనాతో పాటు పలువురు మాజీ క్యాబినెట్ మంత్రులు, సలహాదారులు, సైనిక, పౌర అధికారులతో కలిపి మొత్తం 12 మందిపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని బంగ్లాదేశ్ కోరినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి.అంతకుముందు, బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ షేక్ హసీనాతో పాటు పలువురు ఉన్నతాధికారులపై 'మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలు మరియు మారణహోమం' వంటి తీవ్రమైన అభియోగాల కింద అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. ఈ వారెంట్ల నేపథ్యంలోనే, హసీనాను భారత్ నుంచి తిరిగి బంగ్లాదేశ్‌కు తీసుకురావడానికి తాత్కాలిక ప్రభుత్వం దౌత్యపరమైన మార్గాలతో పాటు ఇప్పుడు అంతర్జాతీయ సంస్థల జోక్యాన్ని కూడా కోరుతోంది. హసీనాను అప్పగించే విషయంలో భారత్ వైఖరి ఎలా ఉంటుందనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

# పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా20 :**

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో చిన్ననాటి జ్ఞాపకాలు, మధురస్మృతులను నెమరు వేసుకుంటు సంతోషంగా గడిపారు. మూడు చింతలపల్లి మండలం కొల్తూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2009-10 విద్యా సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం కొల్తూరు జిల్లా పరిషత్తు పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పూలు చల్లుతు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానం, మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈవో, హెచ్ఎం వసంతకుమారి, ఉపాధ్యాయులు తిరుమలేష్, గోపాల్ చారి, మహావీర్ సింగ్, వెంకట నర్సయ్య, ఆనంద్ జోషి, విజయలక్ష్మి, రమాదేవి, హారతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# పాఠశాలకు కంప్యూటర్ విరాళం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 20 :**

నాణ్యమైన విద్యతోపాటు అన్ని సౌకర్యాలు అందించేందుకు దాతలు ముందుకు రావాలని దాత క్యాతం మధు కృష్ణ అన్నారు. మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్, ప్రింటర్ లను ఆదివారం విరాళంగా అందజేశారు. విద్యార్థులభవిష్యత్తోసంకావాల్సినసౌకర్యాలనుఅందించేందుకు ముందుండిపనిచేస్తాఅన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 20 :**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు. సంగారెడ్డి కి చెందిన ఆశాల బెతయ్య(44) లారీ డ్రైవర్. టిఎస్05యూసి 7349 నెంబర్ గల లారిలో ఇసుక లోడ్ తీసుకుని హైదరాబాద్ వైపు వెళ్తున్నాడు. మార్గ మధ్యలో శామీర్ పేట్ ఇండియన్ అయిల్ పెట్రోల్ బ్యాంకు వద్దకు రాగానే ప్రమాదవ శాత్తు రోడ్డు పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి దూసుకెళ్ళింది ఈ ప్రమాదంలో తీవ్ర రక్త గాయలైన డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. శవ పంచనామా నిర్వహించిన పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.



# చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్బంగా కేక్ కట్ చేసిన.. టీ టీ పి జాతీయ కార్యదర్శి జె దశరథ్

**తెలంగాణ వీణ / బోడుప్పల్**

నల్లకుంట లో తెలుగుదేశం నేత యస్.కృష్ణ.ఏర్పాటు చేసిన చంద్ర బాబు నాయుడు గారి 76.వ.సంవత్స పుట్టినరోజు వేడుకలో పాల్గొని అక్కడ కేక్ కట్ చేసి న జె దశరథ్ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో నారాచంద్ర బాబునాయుడు గారు చెరగని ముద్ర వేశారని ఈసందర్భంగా దశరథ్ పేర్కొన్నారు ముఖ్యంగా దేశంలోనే ఐటీ విప్లవానికి నాంది పలికారన్నారు ఆటల్గే హైదరా బాద్ కి.ఐ.యస్ .బి. తీసుకొచ్చి అనేక ఉద్యోగాలు కల్పించారని అట్లాగే హైటెక్ సిటీ నిర్మించి కొన్ని వేల మంది చదువుకొన్న విద్యార్థిని విద్యార్థులు కు




సంబంధించిన ఉద్యోగ భద్రత కల్పించారాణి ఈసందర్భంగా దశరథ్ పేర్కొన్నారు ముఖ్యంగా నగర శివారులోని శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ను తీసుకొచ్చి అనేకమంది ప్రజలకు అండగా నిలిచారని వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని అట్లాగే హైదరాబాద్కు మెట్రో రైలు ప్రణాళికలను రూపొందించి వాటిని కేంద్రంలోని అప్పటి కేంద్ర ప్రభుత్వం నుండి క్లియరెన్స్ తికొచ్చిన విషయాని ఈసందర్భంగా ఆయన స్పష్టం చేశారు అట్లాగే మహిళాలోకం నికి స్వయం సంఘాలను దేశంలోనే మొట్ట మొదటి సారిగా ఏర్పాటు చేసి మహిళా సాగాలని ఏర్పాటు చేశారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాజు .యస్ కృష్ణ. నాని.రామకృష్ణ పాల్గొన్నారు .

# మల్లాపూర్ కురుమ సంఘం నూతన కమిటీ...

**తెలంగాణవీణ, కాప్రా**

కాప్రా సర్కిల్ మల్లాపూర్ కురుమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా బెల్లం బక్కయ్య, ప్రధాన కార్యదర్శిగా కంది రాము ,ఉపాధ్యక్షులుగా చిగుళ్ల రమేశ్, బొడ్డు నాగ మల్లయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చిరునాగుల పాండు , శీతాల వెంకటయ్య , నాగపురి నర్సింహ , సంయుక్త కార్యదర్శిగా బెల్లం రాజు , దొడ్డి నర్సింహ , బడికే మహిపాల్, ప్రచార కార్యదర్శిగా బెల్లం పరమేశ్, మల్గ వేణు , కొలుపుల శ్రీశైలం , కోశాధికారిగా జూకంటి బీరప్ప, సలహాదారులుగా సూర్ణం రాజేశ్వర్ , చిగుళ్ల శ్రీనివాస్ , బండ రాము, కార్య వర్గ సభ్యులుగా మోటే పాపయ్య , కంది రమేష్, ఏనుగుల మహేష్, బండి యాదగిరి, శీతాల జంపయ్య, సూర్ణ సాంబరాజు, శీతాల యాదగిరి , గుంటి అనిల్, సాయిల్ల రవి, శీతాల నరసింహ , వన్నెకాల ఎర్ర అయిలయ్య, శీల శ్రీనివాస్ , కొన్నె మహేష్, బెల్లం మహేష్ లను ఎన్నుకున్నారు. ఆలయకమిటీ చైర్మన్ గా జెట్టా శ్రీశైలం....



మల్లాపూర్ శ్రీ శ్రీ అక్క మహంకాళి, కామరాతి సమేత బీరప్ప స్వామి ఆలయ కమిటి చైర్మన్ గా జెట్టా శ్రీశైలం, వైస్ చైర్మన్ గా వప్పరి శ్రీనివాస్ , కంది రాములు ప్రధాన కార్యదర్శిగా వనకాల వీరేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొక్కలకొండ రవి, శీతాల ఐలయ్య, చీర జంగయ్య , సూర్ణం శివ, సంయుక్త కార్యదర్శులుగా బుగ్గ గణేష్ , సూర్ణ కొట్టి , దొడ్డి నర్సింహా, గోవింద్ ,రవీందర్ ప్రచారకార్యదర్శిగా బెల్లం కుమార్, మేకల నర్సింహా ,బొడ్డు బుచ్చేందర్, గోరకంటి యకరాజు, కోశాధికారిగా చిరునాగుల వీరేష్ సలహాదారులుగా వప్పరి చంద్రయ్య, తాటిపెల్లి కొమురయ్య , కంది నర్సింహా ,జల్లి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా వనకాల నవీన్, బర్మా స్వామి, జోగు రాంచేందర్, చిగుళ్ల రాజు, ఇరుమాళ్ళ నాగరాజు, తాటిపెల్లి యాదగిరి, బెల్లం సంపత్, బట్టు పరశురామ్ , జోగు వెంకటేష్, కొక్కలకొండ ఉపేందర్ , ముత్తా శ్యామ్ సుందర్, కాకర్ల కుమార్ ,శెట్టి మల్లేష్ వప్పరి సంపత్ లు ఆదివారం భాద్యతలు స్వీకరించారు.

# పాత్రికేయుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

-ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవాలి
-జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలి
-నాగరాజు సంతాపసభలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్

**తెలంగాణవీణ, హైదరాబాద్ :**

రాష్ట్రంలో నిరంతరంగా కొనసాగుతున్న జర్నలిస్టుల ఆత్మహత్యలు,అనారోగ్య మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఫలితంగా అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో జరిగిన దివంగత సీనియర్ జర్నలిస్టు యడ్లపల్లి నాగరాజు సంతాప సభలో ఆయన పాల్గొని నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తుందని



ధ్వజమెత్తారు.ఏళ్ళతరబడి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకపోవడం, సరైన వైద్య ఆరోగ్య సదుపాయాలు కల్పించకపోవడం వల్ల ఎంతో మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకోవడం, అనారోగ్యంతో మరణించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడిచిన పదేళ్లలో నాగరాజు లాంటి జర్నలిస్టులు వందల సంఖ్యలో చనిపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సంక్షేమానికి నూతన పాలసీ తీసుకువచ్చి సంక్షేమ చర్యలు చేపట్టాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య ఆరోగ్య సదుపాయం కల్పిస్తూ హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. దాదాపు మూడున్నర దశాబ్దాలకు పైగా జర్నలిస్టుగా వివిధ పత్రికలు, టీవీ చానళ్ళలో పనిచేసిన యడ్లపల్లి నాగరాజు నిబద్ధత కలిగిన నికార్సయిన జర్నలిస్టు అని ఆయన కొనియాడారు. ఒకవైపు జర్నలిజం వృత్తిలో విలువలకు ప్రాధాన్యమిస్తూనే మరోవైపు జర్నలిస్టుల సమస్యలపై పోరాడిన నాగరాజు మరణం జర్నలిజం వృత్తికి, జర్నలిస్టులకు తీరని లోటు అని అన్నారు. ఈ సంతాపసభలో సీనియర్ జర్నలిస్టులు, పూర్వం నాగరాజుతో కలిసి పనిచేసిన సహ పాత్రికేయులు ఉప్పు సత్యనారాయణ, జే.పద్మారావు, మోహన్ రావు, జగన్ రెడ్డి, యుగంధర్, పొగాకుబాలకృష్ణ, రమేష్, జీహెచ్ జె హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ యర్రమిల్లి రామారావు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.పాండురంగారావు, ఫోటో జర్నలిస్టులు శ్రీధర్,రహీం, పర్వతాలు తదితరులు పాల్గొని దివంగత నాగరాజుకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివంగత జర్నలిస్టు నాగరాజు క్రమశిక్షణ,నిబద్ధత కలిగిన జర్నలిస్టు అని, ఎవరికీ తలవంచని నిగర్వి అని అన్నారు. నాగరాజు మరణంతో తాము ఓ మంచి జర్నలిస్టు మిత్రుడిని కోల్పోయామని అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్శిటీలలో కాంట్రాక్ట్ అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి.. నిరవధిక సమ్మె..





**తెలంగాణ వీణ/ఓయూ:**

తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీ లలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని పలువురు వక్తులు డిమాండ్ చేశారు. వర్సిటీల కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నుంచి కాంట్రాక్ట్ అధ్యాపకులు నిరవధిక సమ్మెకు దిగారు. సమ్మెలో భాగంగా ఓయూ పరిపాలన భవనం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ను రెగ్యులర్ చేయమని ప్రభుత్వానికి వర్సిటీ వీసీ ఉత్తరం రాయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, మూడు శాతం వార్షిక పెరుగుదలతో బేసిక్ ం డీఏంహెచ్ఆర్ఏ వేతనం ఇవ్వాలని కోరారు. గత 15 నెలల నుంచి వివిధ సందర్భాలలో ప్రభుత్వ ప్రతినిధులు, అధికారులను కలిసి వినతిపత్రాలు ఇవ్వడం, చర్చించడం జరిగినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తీసుకొచ్చిన జీ.ఓ.నెం.21తో తమ ఉద్యోగాలకు అభద్రత ఏర్పడిందని వాపోయారు. దీనిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. తక్షణమే ఆ జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు తమకు అనుకూలంగా గట్టిగా వాదించి, ఇప్పుడు మౌనంగా ఉండడం బాధాకరమని అన్నారు. స్వార్ధ ప్రయోజనాలతో కొంతమంది అధికారులు తమకు నష్టం చేయాలనే దురుద్దేశంతో ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తూ, అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, తమ దీర్ఘకాల డిమాండ్లను పరిష్కరించేందుకు సరియైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజ్ చేయకపోతే యూనివర్సిటీలలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ పరుశురామ్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ తాళ్లపల్లి వెంకటేష్, డాక్టర్ పాండయ్య, డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ వినీత పాండే, డాక్టర్ ఓ కృష్ణయ్య, డాక్టర్ సిహెచ్ వెంకటేష్, డాక్టర్ రాజు, డాక్టర్ సత్యం, డాక్టర్ నీరజ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వీణ

# హైదరాబాద్

# మూలం సంతకు విశేష స్పందన





**తెలంగాణ వీణ/తార్నాక:**

గ్రామభారతి, సిఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ మూలం సంతను శనివారం తార్నాకలోని మర్రి కృష్ణాహాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆహారం, ఆరోగ్యం, పర్యావరణం, సంస్కారం అందించేదే ఈ మూలం సంత అని పేర్కొన్నారు. కావునా ప్రజలందరూ దీన్ని ఆదరించాలనీ కోరారు. ఈ సంతలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల నుంచి చేతి వృత్తుల వారు, రైతులు దాదాపు 80కి పైగా స్టాల్స్ను ఏర్పాటు చేశారు. ఇందులో పర్యావరణ పరిరక్షణ, మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించే వ్యవసాయ, గోఆధారిత వస్తువులను విక్రయానికి అందుబాటులో ఉంచారు. తార్నాక పరిసర ప్రాంతాల నుంచి వినియోగదారులు అధిక సంఖ్యలో సంతన సందర్శించారు. 20 వన మూలికలతో తయారు చేసిన దవా చాయ్ను ఉచితంగా అందించారు. సౌపర్ణిక హెల్త్ అండ్ ఫుడ్ ప్రోడక్ట్ తార్నాక వారు ఏర్పాటు చేసిన డయాబెటిక్ ఫ్రెండ్లీ ఆహారాలకు ఆదరణ.. కొర్రలు, ఊదలు, సామలు, అరికెలు, ఆండ్రు కొర్రలు, రాగులు వంటి మిల్లెట్లతో తయారు చేసిన ఇడ్లీ, దోశ రవ్వ, మిల్లెట్. తాటి బెల్లంతో తయారు చేసిన ఆహార పదార్థాలు డయాబెటిక్ ఫ్రెండ్లీ ఆహారపదార్థాలు అని నిర్వాహకులు కల్యాణి తెలిపారు. మన పూర్వీకులు ఈలాంటి ఆహారం తీసుకోవడం ద్వారా ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని పేర్కొన్నారు. అందుకే బ్యాక్ టూ రూట్స్ అనే లక్ష్యంతో ఈ మూలం సంత ఏర్పాటు చేస్తుందన్నారు. మిల్లెట్ ఆహారంగా తీసుకోవడం. ద్వారా గ్లైసమిక్ ఇండెక్స్ కంట్రోల్లో ఉంటుందన్నారు. వీటికి ప్రస్తుతం ప్రజల నుంచి ఎంతో ఆదరణ లభిస్తుందన్నారు. ఈ మూలం సంతలో మిల్లెట్తో తయారు చేసిన లడ్డులు, మురుకులు, చక్రాలు, చిక్కీలు వంటి ఇన్స్టంట్ ఆహారాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కృష్ణారెడ్డి, మల్లేషం, గ్రామభారతి అధ్యక్షురాలు సూర్యకళ, ప్రధాన కార్యదర్శి మోహన్ తదితరులున్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కూతురు వివాహ వేడుకలకు హాజరైన మాజీ మంత్రులు హరీష్ రావు.. మల్లారెడ్డి... తలసాని

**తెలంగాణ వీణ, ఉప్పల్...**

ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి కూతురు అలేఖ్య శివ దినేష్ రెడ్డి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను పలువురు ప్రముఖులు ఆశీర్వదించారు. మాజీ మంత్రులు హరీష్ రావు, మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, కాలేరు వెంకటేష్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు హాజరయ్యారు.



## జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేగుంట మండల్ చిన్న శివనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సభ్యులు

**తెలంగాణ వీణ/ చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండలం చిన్న శివునూర్ గ్రామంలో బడుగు బహనీల ఆశాజ్యోతి ప్రియతమ నేత ప్రజా సేవకుడు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు చిన్న శివునూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ప్రతాప్ గౌడ్, ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్, దుబ్బాక అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు బోళ్ల ప్రశాంత్,స్వామి,సురేష్, రమేష్, సుధాకర్,నవీన్,మహేష్, రాజు గౌడ్,నవీన్ గౌడ్,యాదగిరి,బాబు,స్వామి,తదితరులు పాల్గొనడం జరిగింది



## ఆనవాళ్లు చెరిపేస్తామనడం

# అనాగరిక చర్య..

మొదటి పేజీ తరువాయి

అధికారం ఎవరికీ శాశ్వతం కాదు అని కేటీఆర్ పేర్కొన్నారు.ఎవరూ అధికారంలోకి వచ్చినా.. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను అభినందించాలి. ఆనాడు ఆరోగ్య శ్రీని కొనసాగిస్తానని కేసీఆర్ చెప్పారు.. చేసి చూపించారు. ఫీజు రియింబర్స్మెంట్ కూడా కొనసాగించాం.. ఇవి రాజశేఖర్ రెడ్డి తెచ్చినవే కదా.. మరి మనం వాటిని రద్దు చేశామా..? చేయలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఇవాళ చంద్రబాబు జన్మనదినం.. హృదయపూర్వకంగా శుభాకాంక్షలు. ఆయన ఐటీ కంపెనీలు తీసుకొచ్చారు. సంస్కారవంతమైన ప్రభుత్వం గత ప్రభుత్వాలను గౌరవిస్తూ ప్రవర్తిస్తది అని కేటీఆర్ తెలిపారు.మేం పదేండ్ల ఉన్నాం.. ఆనవాళ్లు చెరిపేస్తాం అనలేదు. అది అనాగరిక చర్య. కాకతీయుల ఆనవాళ్లను కుతుబ్షాహీలు, అసఫ్జాహీలు కూడా చెరిపేయలేదు. కానీ ఈ ప్రభుత్వం కిరాతక పనులు చేస్తుంది. మంచి పనులు చేయరు. చేసిన మంచి పనులను ఆపుతారు. అభివృద్ధికి అందరం సహకరిస్తాం. కానీ16 నెలల్లో విధ్వంసం జరిగింది. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అన్నారు.. 500 రోజుల తర్వాత కూడా ఏ ఒక్క హామీ అమలు కాలేదు. ఒక్కటే ఒక్కటి ఫ్రీ బస్సు అమలు చేశారు. ఇప్పటి వరకు చూడని చిత్రవిచిత్రాలు బస్సుల్లో చూస్తున్నాం అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# నేడు వీరప్పయ్య స్వామి దేవస్థానంలో సమావేశం..

**దేవరకద్ర, ఏప్రిల్ 20 (తెలంగాణవీణ న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని శ్రీ సద్గురు ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలో సోమవారం సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. దేవస్థానంలో గర్భాలయ శిఖర నిర్మాణం మరియు కలశ పునః ప్రతిష్టాపన వరకు జరిగిన లెక్కల ఖర్చులు వివరించడానికి దేవాలయ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కావున ఈ సమావేశానికి భక్తులు, భజన పరులు, గ్రామ పెద్దలు, కుల సంఘాల పెద్దలు, యువకులు, గ్రామస్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని దేవస్థానానికి సంబంధించిన అభివృద్ధి పనులు లెక్కలను సరి చేసుకోవాలని వారు కోరారు.



## తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు..

**తెలంగాణ వీణ/తార్నాక:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌ.నీ. నారా చంద్రబాబు నాయుడు 75.వ పుట్టిన రోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తార్నాక డివిజన్ వివిధ ప్రాంతాలలో కేక్ కట్ చేసి , మజ్జిగ పాకెట్లు , పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జి.గిరిబాబు,సురేష్. రమేష్,శివ,రాజేష్,శ్రీను గుణ,,గోవింద్,గణేష్, మలెష్ ,నితీష్,ధనుష్, సంతోష్,కెవిన్ , తదితరులు పాల్గొన్నారు.గండికోట విజయ్ కుమార్ మాట్లాడుతూభారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో... సమసమాజ మానవత్వపు భావనలతో... వెనుకడుగు వేయని పోరాటపటిమతో, సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో... కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే మా అధినేత, తెలుగు వెలుగు నారా చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కూతురు వివాహ వేడుకలకు హాజరైన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్

**తెలంగాణ వీణ, ఉప్పల్...**

ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి కూతురు అలేఖ్య శివ దినేష్ రెడ్డి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ ఫార్మర్ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, చిల్కానగర్ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు హాజరయ్యారు.





మొదటి పేజీ తరువాయి

## సోనియా, రాహుల్ పై

# ఈడీ చార్జిషీట్...

ఛార్జ్షీట్లో ఈడీ నమోదు చేసిన విషయం విదితమే. దీనిపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు.పార్టీ జనరల్ సెక్రటరీలు, ఇంచార్జీల సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ ప్రతీకార రాజకీయాల్లో భాగంగానే ఈడీ ఛార్జ్షీట్లో సోనియా, రాహుల్ పేర్లను పేర్కొన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో పెద్ద కుట్ర ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ఎవరి పేర్లు పెట్టినా తాము భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఛార్జ్షీట్లో పేర్లు నమోదు చేయడానికి రెండు, మూడు రోజుల ముందే నేషనల్ హెరాల్డ్ ఆస్తులను సీజ్ చేశారన్నారు.యంగ్ ఇండియన్ అనేది లాభార్జన సంస్థ కాదని ఆయన పేర్కొన్నారు. దీని షేర్లు, ఆస్తులు లేదా లాభాలను ఎవ్వరూ తీసుకోలేదని, బదిలీ కూడా చేసుకోలేదని చెప్పారు. బీజేపీ వాళ్లు అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రజలకు వాస్తవాలను తెలియజెప్పాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు.



# నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు..

## -హాజరుకానున్న దేవరకద్ర ఎమ్మెల్యే..

**దేవరకద్ర, ఏప్రిల్ 20 (తెలంగాణవీణ న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని అడ్డాకుల, మూసాపేట మండల కేంద్రాలలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టానికి సంబంధించి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అడ్డాకులలో సంత బజార్ వద్ద ఉదయం 9:30 గంటలకు ఈ సదస్సు ప్రారంభం కానుంది. అలాగే మూసా పేటలో జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ఆవరణలో మధ్యాహ్నం 2 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మదుసూదన్ రెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, నిపుణులు పాల్గొని భూభారతి చట్టానికి సంబంధించి రైతులకు అవగాహన కల్పిస్తారు. కావున ఈ అవగాహన సదస్సులకు ఆయా మండలాలకు చెందిన రైతులు, ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని దేవరకద్ర మండల సోషల్ మీడియా కన్వీనర్ గోవర్ధన్ నాయి కోరారు.

తెలంగాణ వీణ

జనరల్

సోమవారం 21 ఏప్రిల్ 2025

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ ఎండి భానుచందర్ రెడ్డి





**మోటకొండూర్ టౌన్**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ మరియు చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోటకొండూర్ ప్రీమియమ్ లిగ్ 2025 క్రికెట్ ను ప్రారంభించిన ప్రముఖ న్యాయవాది సామా రాజేందర్ రెడ్డి, చామల భానుచందర్ రెడ్డి, చామల ఉదయ్ చందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఎం డి, చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామలా భానుచందర్ రెడ్డి మాట్లాడుతూ యువత డ్రగ్స్ మరియు ఆన్లైన్ బెట్టింగ్స్ పాల్పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉద్దేశ్యంతో మరియు శారీరకంగా మానసికంగా ఉండేందుకు ఈ క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. 20 నుంచి 27 తేదీ వరకు ఆటలు కొనసాగుతాయని 22 టీములు ఈ ప్రీమియం లీగ్ పాల్గొంటున్నాయని తెలిపారు. స్నేహపూరితమైన వాతావరణంలో ఆటలు ఆడుకోవాలని అన్నారు. గెలుపు ఓటమిలో సహజమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చామల సురేష్ రెడ్డి,కర్రె ప్రవీణ్, గోగికార్ సంపత్, బచ్చ ప్రదీప్,శీలా మహేష్, బీమార్జున్, బాల్డా మనోజ్, బొజ్జ అవినాశ్, క్రీడాకారుల తదితరులు పాల్గొన్నారు.

# మన్యంకొండలో వైభవంగా తిరుచ్చి సేవ..

## -అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన వెంకటేశ్వర స్వామి వారు..

**దేవరకద్ర, ఏప్రిల్ 20ం**

**(తెలంగాణవీణ న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామి వారి తిరుచ్చి సేవ పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిoచారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చి సేవ పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర సేవా కార్యక్రమాన్ని కనుల పండుగ సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గర్భగుడి నుండి శోభాయమానంగా అలంకరించిన తిరుచ్చి వాహనంలో స్వామివారిని ఊరేగింపుగా దేవస్థానం ముందున్న మండపం వరకు తీసుకువచ్చారు. పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వాయిద్యాలు, కాగడాల వెలుతురు, భక్తుల హరినామశ్చరణల మధ్య స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ అళహరి మధుసూదన్ కుమార్, ఆధ్వర్యంలో మండపంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మళ్లీ స్వామివారిని తిరుచ్చి వాహనంపై గర్భగుడి వద్దకు తీసుకువచ్చి పలు అభిషేకాలు, అర్చనలు తదితర పూజలను భక్తిశ్రద్ధలతో పురోహితులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు అలంకరణలో తిరుచ్చి వాహనంపై దేవస్థానం పురవీధుల గుండా ఊరేగుతూ భక్తకోటికి దర్శనం ఇచ్చారు. విశేష దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారిని రకరకాల పూలు, ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశ ఫారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ. శ్రీనివాస రాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి లతోపాటు దేవస్థానం సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు తదితరులు అధిక



సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను

# రద్దు చేయాలి

పి ఓ డబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి , ఐద్వా జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరిలు డిమాండ్

నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి మున్సిపల్ పార్క్ వరకు నిరసన ప్రదర్శన







**నారాయణపేట, ఏప్రిల్ 20**

**(తెలంగాణవీణ ప్రతినిధి)**

మే 7 నుంచి మే 30 వరకు తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలనీ పి ఓ డబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి , ఐద్వా జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరిలు డిమాండ్ చేశారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను వ్యతిరేకిస్తూ. (పిఓడబ్ల్యు - ఐద్వా - పివైఎల్ -డివైఎఫ్ఐ - పిడిఎస్ యు - ఎస్ఎఫ్ఐ ) సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తా నుంచి మున్సిపల్ పార్క్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి (పిఓడబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు శారద అధ్యక్షత వహించగా (పి ఓ డబ్ల్యు )రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి ,(ఐద్వా )జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి మాట్లాడుతూ 72వ మిస్ వరల్డ్ పోటీలు ఈసారి మన హైదరాబాద్లో మే 7 నుండి మొదలై 31 వరకు జరగబోతున్నాయి.120 దేశాల నుండి మహిళా ప్రతినిధులు ఈ పోటీల్లో పాల్గొంటారు.ఇది గర్వించదగిన విషయం కాదు ఆనందించవలసిన విషయం అంతకంటే కాదు. ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కేసీఆర్ బాటలోనే నడుస్తున్నాడు. కేసీఆర్ ప్రభుత్వం రూ.6 లక్షల 71 వేల కోట్ల అప్పు, అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల కాలంలోనే రూ. 1లక్ష 50 వేల కోట్ల అప్పు మొత్తం కలిసి రూ. 8 లక్షల 24 వేల కోట్లు అప్పు చేశారు. అంటే రూ. 2 లక్షల 16 వేల తలసరి అప్పు ప్రజలు మోస్తున్నారు అన్నారు. పైగా ఈ అందాల పోటీలకు ప్రభుత్వం వందల కోట్లు ఖర్చు పెడుతుంది.గోరు చుట్టు మీద రోకలి పోటు లాగా ప్రజలకు ఎంత మాత్రం అవసరం లేని మరింత భారం పెంచే అందాల పోటీలు నిర్వహించడం అవసరమా! 2024 లోనే మిస్ వరల్డ్ పోటీలు ముంబైలో జరిగాయి. మళ్లీ 2025 మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణలో నిర్వహించడం కోసం దుబాయితో పోటీపడి లాక్కుంది.రాష్ట్రాన్ని బహుళ జాతి కంపెనీలకు ఎక్కువ తాకట్టు పెడతానని రాష్ట్రాలు దేశాలు పోటీలు పడుతున్నాయి.ఎఫ్ ఎం సి జి (ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్) చాలా తొందరగా తక్కువ ధరకు ప్రజల రోజువారి అవసరాలకు అమ్మే వస్తువులు. ఇవి ప్యాకెట్లలో వచ్చే ఆహారం నుండి టాయిలెట్లకు వాడే సామాగ్రి వరకు ఉంటాయి.కాస్మోటిక్స్ వ్యాపారం వల్ల మార్కెట్లో మహిళలు రకరకాలుగా బలవుతున్నారు. బహుళ జాతి కంపెనీల సరుకులు అమ్మడం కోసం ప్రకటనలతో ఆకర్షిస్తున్న ఆకర్షించడానికి, తమ అందం పెంచుకోవడం కోసం కాస్మోటిక్స్ ని కొనడం, అలాగే తమశరీరమే అమ్మకపు సరుకుగా అమ్ముకోవడం కోసం మహిళలను వాడుకుంటున్నారు.వ్యాపార ప్రకటనలకు మహిళలచే మోడలింగ్ ప్రక్రియకు విపరీతమైన క్రేజ్ పెరిగింది.కాస్మోటిక్స్ లోని రసాయనాల వల్ల మహిళల ఆరోగ్యం దెబ్బతిన్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి.వీటితోపాటు జీరో సైజ్ అమ్మాయిలను తయారు చేయడానికి శరీరకొవ్వును తగ్గించే వ్యాపారం జోరుగా సాగుతున్నది.జీరో సైజ్ కోసం కొవ్వును తొలగించే ఆపరేషన్ల వల్ల చనిపోయిన సంఘటనల్లో సినీనటి ఆర్తి అగర్వాల్ ఒకరు.అంతేకాదు అందాల పోటీల్లో మహిళల అంగాంగ ప్రదర్శన జరుగుతుంది.అది అర్ధనగ్నంగా ఉంటేనే మహిళల కొలతలను జడ్జిలు గమనించగలుగుతారు. అలా స్త్రీల వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని బహుళజాతి కంపెనీల లాభాల కోసం అందాల పోటీలు దిగజారుస్తున్నాయి .అందాల పోటీలు కేవలం అంగాంగ ప్రదర్శన మాత్రమే కాదు పోటీదారుల ప్రతిభ, సామాజిక సేవను కూడా పరిగణలోకి తీసుకుంటారని సమర్థిస్తున్నారు. ఈ మాయలో నేటి యువత కూడా పడిపోతున్నది. అందాల పోటీలు సామ్రాజ్యవాద దేశాల బహుళ జాతి కంపెనీల సరుకుల అమ్మకం కోసం జరుగుతున్న పోటీ మాత్రమే. మహిళల నిజమైన అందం, ఆనందం కోసం, అభివృద్ధి కోసం తెలంగాణలో జరుగుతున్న మిస్ వరల్డ్ అందాల పోటీలను తెలంగాణ నాలుగు కోట్ల మంది ప్రజలు వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు.

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చందర్

**గోదావరిఖని ఏప్రిల్ 20 (తెలంగాణవీణ ప్రతినిధి):-**

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదు కనకదుర్గ దేవాలయంలో మాజీ మంత్రి కి పూల బోకే అందించారు.కొప్పుల ఈశ్వర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకంటి చందర్ అకాక్షించారు. మాజీ తెలంగాణ హౌజింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామ్మెదర్,మాజీ కార్పోరేటర్ పెంట రాజేష్ ఉన్నారు.



## పార్వతి జడల రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్. సేవాదళ్ అధ్యక్షులు

**ఏప్రిల్ 20 చండూర్. తెలంగాణవీణ న్యూస్ రిపోర్టర్**

జడల రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు.... ఈరోజు నల్గొండ జిల్లా లోని చెరువుగట్టు జడల రామలింగేశ్వర స్వామిని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారు మరియు నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి గారు దర్శించుకునారు దేవాలయ వేద పండితులు అభిషేకం చేయించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మంఖల దాస్ గారు, రేణు కుమార్, లిక్కి వెంకట్ రెడ్డి, కాయల శ్రీనివాస్ రెడ్డి, గిరి, రేణుకా, సన్నాయిల శ్యామ్ సుందర్, ఆసిఫ్, ఫరీద్, బుషిపక శంకర్, మొండి కత్తి పరమేశ్ తదితరులు పాల్గొన్నారు....



# భానుడి ప్రతాపానికి తల్లడిల్లుతున్న జనం..

### -40.6 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు..

### -రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు..

**దేవరకద్ర, ఏప్రిల్ 20 (తెలంగాణవీణ న్యూస్)**

భానుడి తాపానికి పాలమూరు జిల్లా ప్రజలు తల్లడిల్లుతున్నారు. రోజురోజుకు జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. దీంతో మధ్యాహ్నం వేళ్ళ ప్రజలు బయటికి వెళ్లడానికి జంపుతున్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఆదివారం ఉష్ణోగ్రతలు 40.6 డిగ్రీలకు చేరాయి. అలాగే దేవరకద్రలో కూడా 40.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. అడ్డాకులలో 40.5 చిన్నచింతకుంట, వడ్డేమాన్, జడ్చర్ల, నవాబ్ పేట, భూత్పూర్ లలో 40.4 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరాయి. మిడ్జిల్, కౌకుంట్ల ల లో 40.3 డిగ్రీలు, కోయిలకొండలో 40.1 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం 8 అయిందంటే చాలు భానుడు తన ప్రతాపాన్ని ప్రదర్శిస్తున్నాడు. మరోపక్క ఉక్కపోతతో ప్రజలు తల్లడిల్లి పోతున్నారు. రాత్రివేళలో కూడా అదే పరిస్థితి. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.



# వర్షం బీభత్సంతో విరిగిపడ్డ చెట్లు

**వలిగొండ ఏప్రిల్ 20 తెలంగాణవీణ ప్రతినిధి**

మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంతో పాటు పలుచోట్ల ఆదివారం వర్షం బీభత్సం సృష్టించడంతో ఈదురు గాలులతో వర్షం కురిసింది. దీంతో భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిలోని టేకుల సోమారం లో రోడ్లపై చెట్లు అడ్డంగా విరిగిపడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## వివాహ మహోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే..

దేవరకద్ర, ఏప్రిల్ 20 (తెలంగాణవీణ న్యూస్)

దేవరకద్ర నియోజకవర్గం లోని ఆయా మండలాల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆదివారం జరిగిన వివాహ శుభకార్యాలలో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మున్సిపల్ పరిధిలో గోప్లాపూర్ లో ముత్తయ్య కుమారుడు శివకుమార్, పల్లవి వివాహానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే కొత్తకోట మండలం విలియం కొండలో విజయ నాయక్ వివాహానికి కూడా మాజీ ఎమ్మెల్యే హాజరయ్యారు. కొత్తకోట మండలం రాణి పేటలో రాము, శ్రావ్య వివాహానికి మాజీ ఎమ్మెల్యే హాజరయ్యారు. అలాగే శంషాబాద్ లోని మల్లికా కన్వెన్షన్ హాల్లో డిఈఈ వెంకటేశ్వర రెడ్డి కూతురు వివాహానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా వివాహ శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నూతన వధూవరులపై అక్షింతలు చల్లి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి అమరేశ్వర్ రెడ్డి ఆర్థిక సహాయం..

దేవరకద్ర, ఏప్రిల్ 20 (తెలంగాణవీణ న్యూస్)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం గుడిబండ లో ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌని అమరేశ్వర్ రెడ్డి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామంలో నిరుపేదలు ఎవరైనా మృతి చెందితే ఆ కుటుంబాలకు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌని అమరేశ్వర్ రెడ్డి గత కొన్ని నెలలుగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. అందులో భాగంగానే గ్రామానికి చెందిన రకంబర్ అనే వ్యక్తి అనారోగ్యం కారణంగా ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గౌని అమరేశ్వర్ రెడ్డి మృతుడు ఇంటికి వెళ్లి మృతుడి పార్థీవ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.శ్రీనివాస్ రెడ్డి, నాయకులు జి. చంద్రారెడ్డి, జి రాజేశ్వర్ రెడ్డి, ఎమ్.రాములు, పి. రాజు, మన్యం, గోపాల్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

:- దివంగత నేత మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు స్మారకార్థం.

గోదావరిఖని ఏప్రిల్ 20 (తెలంగాణవీణ ప్రతినిధి):-

పట్టణ అభివృద్ధికి పునాది వేసే మున్సిపల్ కార్మికుల సంక్షేమం దృష్ట్యా,స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమంలో దివంగత నేత నాయకుడు మాజీ స్పీకర్ శ్రీపాద రావు స్మారకార్థం మున్సిపల్ కార్మికులకు మంచి నీటి బాటిళ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని లక్ష్మణ్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే చేతుల మీదుగా విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"పట్టణ శుభ్రతకు కృషి చేస్తున్న మున్సిపల్ కార్మికులు రోజువారీగా ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులకు అనుగుణంగా మంచి నీటి అందుబాటులో ఉండటం అత్యంత అవసరం.ఈ బాటిల్స్ వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి, వేసవి తీవ్రతను తగ్గించేందుకు సహాయపడతాయని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.అలానే ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు శ్రీపాద రావు సేవలను గుర్తు చేసుకుంటూ ఈ రకమైన సేవా కార్యక్రమాలు తరచూ నిర్వహించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్మికులు కూడా తమపై చూపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ చిన్న సహాయాన్ని ఎంతో పెద్ద గౌరవంగా భావించారు.పరిశుద్ధతకు ముందు వరుసలో నిలిచే కార్మికుల సంక్షేమం కోసం చేయబడుతున్న ఈ చర్య మరింత మరొక దశగా నిలిచిందని,పౌరులందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,తాజా మాజీ కార్పొరేటర్లు,కార్మికులు తదితరులు ఉన్నారు.



# నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి





### జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం

వలిగొండ ఏప్రిల్ 20

తెలంగాణవీణ ప్రతినిధి

మండల కేంద్రంలో ఆదివారం నాయి బ్రాహ్మణ సమావేశం రాచమల్ల తిరుపతయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం జిల్లా ఉపాధ్యక్షులు నాగెల్లి వలి పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి 30 కోట్లు 100 కోట్లు విద్యుత్ బకాయి సబ్సిడీ ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ ఏ మూలానికి సరిపోదని నాయి బ్రాహ్మణులకు మహిళ వృత్తిదారులకు 500 కోట్లు కేటాయించాలని కరోనా వచ్చినప్పటినుండి ఇప్పటివరకు వృత్తి నడవక నాన్న ఇబ్బందులు పడి మా వృత్తిలోనికి కార్పొరేట్ సెలూన్లు రాకుండా అడ్డుకట్ట వేయాలని మాకు జీవో ఇవ్వాలని మా సంక్షేమానికి మా అభివృద్ధికి రుణాలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న ఉచిత విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలని భారీగా నష్టపోతున్న నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని ఇండ్లు లేని పేదలకు ఇల్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వం మాకు ఇంకా 500 కోట్లు కేటాయించాలని అంతేకాకుండా వృత్తి శిక్షణ మహిళలకు బ్యూటీ పార్లర్ శిక్షణ ఇవ్వాలని గత ప్రభుత్వం బీసీ బందు కింద లక్ష రూపాయలు వృత్తిదారులు అందరికీ ఇవ్వలేదని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం నాయి బ్రాహ్మణులను గుర్తించి రాజీవ్ యువ వికాస్ పథకంలో నాయి బ్రాహ్మణులను గుర్తించాలని 50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వ హాస్టల్లో హాస్పటల్లో పోలీస్ శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయాలని దేవస్థానం కళ్యాణకట్టలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులను పర్మిట్ చేయాలని తెలంగాణ ప్రతి ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ లో బార్బర్ షాప్ నెలకొల్పాలని గ్రామీణ పట్టణ ప్రాంత నాయి బ్రాహ్మణులకు రక్షణ కల్పించాలని నాయి బ్రాహ్మణలు కు ప్రత్యేకంగా ఐడి కార్డు ఇవ్వాలని కోరారు అదేవిధంగా జూన్ నెలలో అన్ని మండలాలలో గ్రామాలలో నూతన కమిటీలను ఎన్నుకోవాలని ఆగస్టులో జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాయి బ్రాహ్మణ సంఘం తరపున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నాగేల్లి రాములు, పట్టణ అధ్యక్షులు నాగెల్లి పాండు, నాగేల్లి కృష్ణ ,నాగేల్లి నాగేష్, కడారి దయాకర్, నాగలి ప్రభాకర్, రాచమల్ల విజయ్, జంపాల భార్గవ్, రాచమల్ల ప్రభాకర్, రాచమల్ల మహేష్, జంపాల మధు, రాచమల్ల వినోద్, నాగేల్లి భాను, ప్రజ్ఞాపురం విగ్నేష్, రాచమల్ల ఉమాపతి, దడిపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పదవులు అనుభవిస్తున్న రాజకీయ నాయకులందరం బాబా సహాయబ్ వ్రాసిన రాజ్యాంగ పున్నమి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





### గుడిగండ్లలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

పాల్గొన్న వివిధ పార్టీల నేతలు, ప్రజాసంఘాల నాయకులు

మక్తల్ ఏప్రిల్ 20 (తెలంగాణవీణ ప్రతినిధి)

నాతో పాటు ఇక్కడున్నటువంటి నాయకులు రాజకీయంగా పదవులు అనుభవిస్తున్నారంటే దానికి కారణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం పుణ్యమే అని, అంతటి మహనీయుని ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, ఆచరించాలని అన్నారు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి. మక్తల్ మండల పరిధిలోని గుడిగండ్ల గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ బరువుల ప్రాంతమైన గుడిగండ్ల గ్రామంలో బాబాసాహెబ్ గారి విగ్రహాన్ని ఇంత చక్కగా ఏర్పాటు చేయడం నిర్వాహకులు అభినందనీయులని ఎమ్మెల్యే సందర్భంగా. కేవలం అంబేద్కర్ విగ్రహాలు పెట్టడమే కాదు ఆయన చూపించిన టువంటి మాటలు మనమ ందరం నడవవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. మాజీ మండల విద్యాధికారి గుడిగంట లక్ష్మీనారాయణ తెలుగులో ప్రచురించిన భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అందించడం జరిగింది. ఇట్టి విగ్రహా విష్కరణ కార్యక్ర మంలో అంబేద్కర్ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమా నులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "సింగరేణి ప్రజా పార్కు"ను ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్





### :- ఆర్జీ వన్ జీఎం డి.లలిత్ కుమార్ ఆధ్వర్యంలో

గోదావరిఖని ఏప్రిల్ 20

(తెలంగాణవీణ ప్రతినిధి):-

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని తిలక్ నగర్ డౌన్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వద్ద "సింగరేణి ప్రజా పార్కు" ను ఆర్జీ 1 జీఎం డి. లలిత్ కుమార్ ఆధ్వర్యంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పార్కులో మొక్కలను నాటడం జరిగినది.అనంతరం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తిలక్ నగర్ కాలనీ వాసుల కోరిక మేరకు సింగరేణి రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో సుమారు 25 లక్షల వ్యయంతో సింగరేణి ద్వారా "సింగరేణి ప్రజా పార్కు" ను 3నెలలలో తక్కువ కాలంలో ఏర్పాటు చేసుకోవటం జరిగిందని అన్నారు.దీని ద్వారా కాలనీలలో ఒక మంచి ఆహ్లాద కరమైన వాతావ రణం ఏర్పాడు తుందని అన్నారు. అదేవిధంగా రామ గుండం ఇండస్ట్రియల్ ఏరియా కాబట్టి గోదావరిఖని సింగరేణి నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో గోదావరిఖని నగర అభివృద్దే ధ్యేయంగా సింగరేణి మరియు రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టామని అన్నారు. సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సింగరేణి సియస్ఆర్ నిధులచే అనేక అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఒటు జిఏం గోపాల్ సింగ్,డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు,డిజిఎం ఫారెస్ట్ కర్ణ, డిజిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్,ఎస్.సి సివిల్ వర ప్రసాద్,సీనియర్ పిఓ హనుమంతరావు, నాయకులు మహంకాళీ స్వామీ,బొంతల రాజేష్,పెద్దేల్లి ప్రకాష్,ముస్తఫా, పొలసాని శ్రీనివాస్,ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మానవ హక్కులు కల్పించడం కోసం కార్యక్రమం

**వలిగొండ ఏప్రిల్ 20**

**తెలంగాణవీణ ప్రతినిధి**

హైదరాబాద్ “మైత్రి క్రియేటర్స్ “ సమర్పించు ఏది నిజం అనే అంశంపై అనే ఈ లఘు చిత్రం, 19-04-25 శనివారం, హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో సాయంత్రం 6:30 ని”లకు తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సహకారంతో “సీనివారం “ అనే కార్యక్రమం తో మా లఘు చిత్ర ప్రదర్శన చేయడం జరిగింది. ముఖ్య అతిధిలుగా శ్రీ జబర్దస్త్ అప్పారావు , తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ శ్రీరామమూర్తి పాల్గొన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ సమాజం లో ఎన్నో సమస్యలు ఉన్నాయి వాటిని ఎదుర్కోవడానికి మనుష్యులకు మానవ హక్కులు కల్పించడం జరిగింది. వాటిని ఆధారంగా చేసుకొని ఈ సినిమాను అద్భుతంగా తీయడం జరిగింది. ఇప్పుడు సమాజం లో హక్కులను అణిచివేస్తూ, కనీసం సాటి మనుషులను మనిషిలాగ కాకుండా హీనంగా చూస్తూ, చదువు హక్కు, జీవించే హక్కు, సమానత హాక్కు, ఓటుహక్కు ఇలా ఎనిమిది మానవహక్కు లా గూర్చి అత్యంత అద్భుతంగా చిత్రికరించారు. డైరెక్టర్ సుధాకర్ రేకల నటి నటులు నీలం నరేష్ డైరెక్టర్ యాక్టర్ శివకుమార్ బగ్గు,బిందు,లక్కి, జోషిక,మనస్,స్వాతి రేఖల రవి శీలం రూపస్ రేఖల కన్న జక్కుల రమేష్ రాంపల్లి అజాద్ శీలం ఫ్యామిలీ, చక్కగా నటించి ప్రేక్షకులను మెప్పించారు అని పేర్కొన్నారు. ఈ చిత్రానికి



మ్యూజిక్ డైరెక్టర్ గా పవన్ కుమార్, ప్రొడ్యూసర్స్ గా మైదీలి విజయ్ మరియు సందీప్ చుక్క, స్పాన్సర్ అనిల్ చల్ల( హ్యూమన్ రైట్ ప్రెసిడెంట్) తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉద్యమకాల ఫోరం ఆధ్వర్యంలో జరిగే ప్లీనరీని జయప్రదం చేయండి

**వలిగొండ ఏప్రిల్ 20 తెలంగాణవీణ ప్రతినిధి**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నేడు సికింద్రాబాద్ లోని సీతాఫల్ మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లో నిర్వహించ తలపెట్టిన ఉద్యమకారుల ఫోరం ప్లీనరీని జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి ఉద్యమకారులను కోరారు. ఆదివారం వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ లో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం, 25వేల రూపాయల పింఛన్ ను అమలు చేసి ఉద్యమకారుల కుటుంబాలను, అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# విష్ణు వర్ధన్ రెడ్డికి చేయూతనందించిన మనుస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఆర్ఫాన్ చిల్డ్రెన్ సంస్థ

**బీటెక్ రెండవ సంవత్సరం చదువుటకు రూ.40 వేల ఆర్థిక సాయం**

**మనుస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఆర్ఫాన్ చిల్డ్రెన్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు**

**మక్తల్, ఏప్రిల్ 20**

**(తెలంగాణవీణ ప్రతినిధి)**

నారాయణపేట జిల్లా , మక్తల్ నియోజకవర్గ పట్టణానికి చెందిన జానమోల్ల విష్ణు వర్ధన్ రెడ్డికి మనుస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఆర్ఫాన్ చిల్డ్రెన్ సంస్థ చేయూతను అందించింది.మక్తల్ పట్టణానికి చెందిన జానమోల్ల విష్ణు వర్ధన్ రెడ్డి వయస్సు (20) మర్రి లక్ష్మా రెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ లో బిటెక్ (బి - టెక్ ) రెండొవ సంవత్సరం చదువుతున్నాడు . విష్ణు వాళ్ల తండ్రిగారైన లేట్ శ్రీనివాస్ రెడ్డి అనారోగ్య కారణాల వళ్ళ 2017 లో మరణించారు. శ్రీనివాస్ రెడ్డి మరణించినప్పటినుండి , వాళ్ళ కుటుంబం బాధ్యత వాళ్ళ తల్లి అంజమ్మ , తన ఇద్దరి కొడుకులైన ( పాపి రెడ్డి , విష్ణు వర్ధన్ రెడ్డి ) ని వ్యవసాయ రోజువారీ కూలిపనులు చేస్తూ పోషిస్తుంది . 2020 కరోనా సమయం నుంచి అంజనమ్మ ఆరోగ్యం క్షీణించడం తో తనకి షుగర్ వచ్చింది. అప్పటినుండి కుటుంబాధ్యత మొత్తం అంజనమ్మ పెద్ద కుమారుడు అయిన విష్ణు వాళ్ళ అన్న పాపిరెడ్డి తను చదవటం ఆపేసి విష్ణువర్ధన్ రెడ్డి చదువు బాధ్యతలన్నీ చూసుకుంటున్నాడు. విష్ణు కి ఇంటర్మీడియట్ లో మంచి మార్క్స్ సైతం రావడం జరిగింది. 966/1000 వచ్చాయి. అలాగే ఎంసెట్ లో కూడా 17383 రాంక్ సాధించాడు విష్ణువర్ధన్ రెడ్డి. అప్పుడు ( ఎంఎల్ఆర్ఐటి ) కాలేజీ లో సిఎస్ఈ లో జాయిన్ అయ్యాడు . మొదటి సంవత్సరం ఫీజుని , అప్పు చేసి కట్టడం జరిగింది . రెండొవ సంవత్సరం లో , ఎవరు అప్పు ఇవ్వలేని యెడల , ఫీజు కట్టలేని పరిస్థితి లో ఉన్న విష్ణు పరిస్థితి తెలుసుకొని మనుస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఆర్ఫాన్ చిల్డ్రెన్ అనే స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి అతనికి రెండొవ సంవత్సరం ఫీజు లో 50% అనగా %=ూ%. 40,000 రూపాయలను మనుస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఆర్ఫాన్ చిల్డ్రెన్ సంస్థ వారు మర్రి లక్ష్మా రెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అకౌంట్ లో జమచేసి విష్ణు ని ఆదుకున్నారు . అలాగే విష్ణువర్ధన్ రెడ్డి చదువు యొక్క తీరును బట్టి మిగితా 2 సంవత్సరాలకు ఫీజు కడుతామని హామీ ఇవ్వడం జరిగిందని మనుస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఆర్ఫాన్ చిల్డ్రెన్ సంస్థ వారు తెలిపారు . ఈ సందర్భంగా సంస్థ వారు మాట్లాడుతు ఎవర్కైనా తల్లితండ్రులు లేని పిల్లలు , చదువుకోసం ఇబ్బంది పడుతున్న టువంటి పిల్లలు , ఎటువంటి పరిస్థితులలో ఉన్న వారు మా సంస్థ సహాయాన్ని పొందాలంటే 8790005140 , 9959182391 , నెంబర్స్ ను సంప్రదించాలని మనుస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ అర్ఫాన్ చిల్డ్రెన్ సంస్థ ప్రతినిధి లోకేష్ తెలియజేశారు . ఈ విషయాన్నీ మా సంస్థ దృష్టికి తీసుకువచ్చిన అమృత్ రెడ్డికి అలాగే , ఈ విషయం తెలుసుకొని వెంటనే స్పందించి




నటువంటి మా సంస్థ సభ్యులైన మహేష్ , మనోజ్ , రోహిత్ , సాగర్ కి వారి సమయాన్ని కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు .

# రోడ్లపై పడ్డ చెట్లను తొలగించిన ఎస్సై యుగేంధర్ గౌడ్

**వలిగొండ ఏప్రిల్ 20 తెలంగాణవీణ ప్రతినిధి**

మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలో ఆదివారం ఈదురు గాలులతో కురిసిన వర్షాలకు రోడ్డు ప్రక్కన ఉన్న చెట్లు విరిగిపడి రోడ్డుపై అడ్డంగా పడడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. స్థానికులు పోలీసులకు సమాచారంతో ఇవ్వడంతో ఎస్సై యుగేంధర్ గౌడ్ వెంటనే తమ సిబ్బందితో అక్కడకు చేరుకొని జెసిబి సహాయంతో రోడ్డుపై ఉన్న చెట్లను తొలగించడంతో వాహనదారులకు ఇబ్బంది తొలగిపోయింది. వాహనదారులు, స్థానిక ప్రజలు వెంటనే స్పందించిన ఎస్సై యుగేంధర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.






# ఘనంగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు

## టిఆర్ఎస్ మండల పార్టీ రామన్నపేట

**రామన్నపేట ఏప్రిల్ 20**

**తెలంగాణవీణ ప్రతినిధి**

రామన్నపేట మండలంలోని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదినం వేడుకలు ఘనంగా జరిగినవి ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి కేక్ కట్ చేసి కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు కంభంపాటి శ్రీనివాస్ గౌడ్ మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ వేమవరం సుధీర్ బాబు పున్న వెంకటేశం మాజీ సర్పంచులు రేఖ యాదయ్య మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ ముక్కామల దుర్గయ్య టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్ (తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్) పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బీసీ సెల్ మండల అధ్యక్షులు కూనూరు ముత్తయ్య జంగిలి నరసింహ కోళ్ల కిషన్ మిర్యాల మల్లేశం లవణం రాము బాలగోని శివ ఎండి అజాజ్ గోదాస్ ప్రవీణ్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు గర్దాసు విక్రమ్ పటేల్ (ఇంద్రపాలనగరం) బండ శ్రీనివాస్ రెడ్డి(సిరిపురం) గంగుల రాఘవరెడ్డి (శోభనాద్రిపురం) గుండు రమేష్(కక్కిరేణి) ముక్కాముల నరేందర్(మాజీ ఉపసర్పంచ్) బోయపల్లి నాగరాజు నకిరెకంటి కుమార్ రామన్నపేట సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల




శ్రీధర్ టిఆర్ఎస్వి అధ్యక్షులు జాల అమరేందర్ రెడ్డి ఎడ్ల రామచంద్రారెడ (వెల్లంకి) నీల దామోదర్ బొడ్డుపల్లి రాజు కన్నెబోయిన వెంకటేష్ నల్ల సైదులు రేమదాల వెంకటేష్ కడారి శివ ఎడ్ల సురేష్ ఎండి మోసబ్ బాసాని రాజు మోటి రవీందర్ నర్రా విజయ కల్లూరి నరేష్ మేడి కృష్ణ కళ్లెం స్వామి(ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి) కర్రె శ్రీను(ఎమ్మార్పీఎస్ నాయకులు) కుక్కసాయి గట్టు నరేష్ మల్లయ్య శ్రీను యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రంధాల చైర్మన్ అవెజ్ చిస్తి

**యాదాద్రి భువనగిరి జిల్లా**

వలిగొండ మండలంలోని టేకుల సోమవారం గ్రామంలో ఎం ఎస్ గార్డెన్స్ లో వలిగొండ మండలం యువజన కాంగ్రెస్ నాయకడు చిన్నపాక నరేందర్ %ు% చైతన్య వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.



# రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న తెలంగాణ ఉద్యమకారుల అభివృద్ధి సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి ప్రకటించాలి

**కామ్రేడ్ రెబ్బసు రాములు**
**సిపిఐ తెలంగాణ**
**ఉద్యమకారుల ఫోరం**
**నాయకులు యాదాద్రి జిల్లా**
**రామన్నపేట**

**రామన్నపేట ఏప్రిల్ 20**

**తెలంగాణవీణ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు కావస్తున్న తెలంగాణలో కొట్లాడి తెచ్చుకున్న ఉద్యమకారులను గ్రామ సభల ద్వారా గుర్తించి ఇప్పటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారుల అభివృద్ధి కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కామ్రేడ్ రెబ్బాస్ రాములు ప్రభుత్వాన్ని కోరారు తెలంగాణ రాష్ట్రం రావడానికి 2001 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నాటికి తెలంగాణ పల్లెల్లో పట్టణాలలో విద్యార్థులు యువకులు మహిళలు కళాకారులు నిత్యం ప్రజలను చైతన్యం చేసి పోలీసు లాటిన్ అనుభవించి అరెస్టులై జైలుకు వెళ్లి కోర్టుల చుట్టూ తిరుగుతూ అనేకమంది ఉద్యమకారులు ఆర్థికంగా కుటుంబాల ఆగమైనాయి అందుకు తెలంగాణ వచ్చిన తర్వాత అవకాశాలు వస్తాయి అని ఉపాధి దొరుకుతదని ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకుంటదని ఉద్యమకారుల అమరులైన కుటుంబాలకు ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం వస్తదని ఎన్నో కలలు కన్నారు కానీ టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారుల ను కెసిఆర్ గారు గుర్తించలేదు 10 సంవత్సరాలు పరిపాలించిన అప్పటిలో ఉద్యమకారులను గుర్తించాలని అమరుల కుటుంబాలకు ప్రతి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని టిఆర్ఎస్ మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు ఉద్యమ నేత డాక్టర్ చెరుకు సుధాకర్ గారు ఆధ్వర్యంలో తెలంగాణ పల్లెల్లో పట్టణాలలో ఉద్యమకారులను చైతన్యం చేసి కెసిఆర్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన కెసిఆర్ పెడచెవిన పెట్టినాడు ఇప్పుడు 2023 సంవత్సరంలో శాసనసభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు వారి మ్యాన్ పేస్టులో ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల ప్లాటు గుర్తింపు కార్డులు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆదుకుంటామని ప్రకటించడం జరిగినది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలకు కావస్తున్న ఏ మంత్రివర్గంలో గాని అసెంబ్లీ సమావేశంలో గాని చర్చించలేదు ప్రస్తావన చేయలేదు ఇప్పుడు కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర నాయకులు చీమ శ్రీనివాస్ గారి మరియు రాష్ట్ర మైనార్టీ ఉద్యమం నాయకులు ఎస్.కె చాంద్ గారి నాయకత్వంలో తెలంగాణ పల్లెల్లో పట్టణాలలో పాదయాత్రలో చైతన్య యాత్రలు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ఇప్పటికి ఎవరు పట్టించుకోవడం లేదు

## మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

రాజపేట, ఏప్రిల్ 20(తెలంగాణవీణ):-

ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ 4వ, మహాసభల పోస్టర్ ను రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి జెల్ల బాహూపేట వెంకటయ్య, సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం లు ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై మే 20న, నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరారు. కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కార్మికులకు పెన్షన్లు గుర్తింపు కార్డులు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు నాలుగు లేబర్ కోడ్స్ గా మార్పు చేయడాని రద్దు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షల మంది నిర్మాణ కార్మికులైన తాపీ ఇటుక రాయి కంకర సెంట్రింగ్ రాడ్ బెండింగ్ ప్లంబర్ ఎలక్ట్రిషన్ వడ్రంగి కాంక్రీట్ మిక్సింగ్ పెయింటర్స్ మార్బుల్ రంగాలలో పనిచేసే కార్మికులందరికీ సంక్షేమ బోర్డులో సభ్యులుగా నమోదు చేసి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 21, 22 తేదీలలో శంషాబాద్ లో జరుగు మహాసభలకు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్, నీల నరసింహులు, కర్రె బాలరాజు, దేవి మల్లేశం, నీల జాంగిర్ పాల్గొన్నారు.



## బీరప్ప కామరాతి, చౌడలమ్మ కళ్యాణ మహోత్సవం.

రాజాపేట, ఏప్రిల్ 20(తెలంగాణవీణ):-

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో ఆదివారం గొల్ల కురుమ సంఘం కులస్థుల ఆద్వర్యంలో జల కడవలతో పూజలు జరిగాయి. సోమవారం జరుగబోయే బీరప్ప,కామరతి చౌడలమ్మ కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి వారు ,అమ్మవార్లకు ఒగ్గు పూజారుల ఆద్వర్యంలో కుల పెద్దలు, కులస్తులందరూ గ్రామ పెద్దలు కలిసి అంగ రంగ వైభవంగా డోలు వాయిద్యాలతో జల కడవలతో వెళ్లి పాలు నెయ్యి పోసి పూజలు చేశారు. ఆలయాన్ని ముస్తాబు చేశారు.





## వైభవంగా ముగిసిన వారాహీ ప్రత్యంగిరా ఆలయ బ్రహ్మోత్సవములు...

మల్కాజిగిరి ఏప్రిల్ 20 తెలంగాణవీణ

మల్కాజ్గిరి సర్దార్ పటేల్ నగర్ లోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత వారాహి ప్రత్యంగిరా సహిత షిరిడి సాయిబాబా మందిర వార్షిక బ్రహ్మోత్సవములు ఈరోజు ముగిసినవి. అమ్మవారికి విశేష అన్నాభిషేకము మరియు పూర్ణాహుతి వైభవంగా జరిగినది. విశేష సంఖ్యలో భక్తులు అన్ని కార్యక్రమాలలో పాల్గొన్నారు. అన్నప్రసాద సేవ విశేషంగా కార్పొరేటర్ శ్రవణ్ దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పీఠాధిపతులు జగద్గురువులు సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి వారు మహిమాన్విత యోగి అని, నడిచే దైవం అని, వారి ఆశీస్సులతో దేవాలయము చాలా మార్పులు చేసుకొని, మందిరములో ప్రతిరోజూ వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చి వారాహి ప్రత్యంగిరా హోమములు చేసుకోవడం మన మల్కాజిగిరి ప్రాంత వాసులు అదృష్టమని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు రామకృష్ణ మరియు పీఠ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ వారికి అమ్మవారి ప్రసాదము అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మణరావు, రాములు, శ్రీకాంత్,శ్రీనివాస్ హనుమంతరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జోరుగా అక్రమ ఇసుక రవాణా....

### అక్రమ ఇసుక రవాణా అడ్డుకునెందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతర నిఘా

రాజాపేట,ఏప్రిల్ 20 (తెలంగాణవీణ):-

గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో అక్రమ ఇసుక మాఫియా చెలరేగిపోయిందని, కాంగ్రెస్ పాలనలో అడ్డుకట్ట వేసేందుకు కార్యకర్తలు నిరంతరంగా నిఘా చేయడంతో జీర్ణించుకోలేక పనికిరాని ఆరోపణలు చేస్తున్నారని రేణిగుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేణికుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, వాటిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు ఇసుక అక్రమ రవాణా సమస్యను పదేపదే లేవనెత్తి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని వివిధ పార్టీల ప్రతిపక్ష నాయకులు గత పది సంవత్సరాలకు పైగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తుండటంతో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలు రాత్రి వేళలో కాపలా కాస్తూ ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటున్నారన్నారు. దీంతో వారు ఎక్కడ దొరికిపోతారన్న భయంతో పార్టీకి సంబంధించిన నాయకులు ఆందోళన చెంది ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ నాయకులపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇసుక అక్రమ రవాణా వల్ల భూగర్భ జలాలు అడుగంటి బోరుబావిలు నీటి ఎద్దడితో రైతుల పంటలు ఎండిపోయి నష్టపోయే పరిస్థితి వస్తుందని, గ్రామస్తులందరూ ముక్తకంఠంతో ఏకతాటిపై ఇసుక అక్రమ రవాణా చేసే వారిని పోలీస్ వారికి, రెవిన్యూ సిబ్బందికి పట్టించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా ప్రతి ఒక్కరూ పని చేయవలసిందిగా కోరారు ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వెంటనే స్పందించిన బీర్ల ఐలయ్య ఏసిపి కి, సిఐ కి రాజాపేట ఎస్సై లకు, తహసిల్దార్ కి వెంటనే చర్యలు తీసుకొని అక్రమ రవాణా చేసే వారి ట్రాక్టర్లను సీజ్ చేయవలసిందిగా ఆదేశించారన్నారు. ప్రభుత్వ



పనులకు, గ్రామాలలో నిజంగా గృహ అవసరాలు, సొంత అవసరాలకు కావలసిన ఇసుక పర్మిషన్ గ్రామ సెక్రెటరీ ద్వారా ఎమ్మార్వో ద్వారా పర్మిషన్ తీసుకొన్న వారికీ మాత్రమే ఇసుక రవాణా చేయవలసిందిగా అధికారులను ఆదేశించారని తెలిపారు. కొందరు ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వ అధికారిక, అనధికారిక కార్యక్రమాలలో పదేపదే ఈ సమస్య లేవనెత్తుతూ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే చర్యలు చేపట్టినప్పటికీ ఇలా చేయడం రాజకీయ దురుద్దేశంతో మాత్రమే నన్నారు. ఇలా చేయడం వారి స్థాయికి తగదని నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే అక్రమ రవాణా చేస్తున్న వారిని పోలీస్ వారికి పట్టించి చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఈ సందర్భంగా నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రేణికంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్ కుమార్, పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు కోరే వీరయ్య, కరాటే బాలు, మాజీ ఎంపిటిసి రాంగ్గళ్ళ కృష్ణ, బుడిగే నరసయ్య, నాగపురి భాస్కర్ , రంగ రాములు, కొక్కొండ సిద్ధులు, పోసుగొండ రాములు, రావుల హరిబాబు, బుడిగే కిష్టయ్య, బొద్దుల ఆదినారాయణ, కర్రీ కొమురయ్య, బండి సిద్ధులు,నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట పద్మశాలి సంఘం అధ్యక్షులుగా చిన్నం వెంకటరమణ ఎన్నిక

రాజాపేట, ఏప్రిల్ 20 (తెలంగాణవీణ):-

రాజపేట గ్రామంలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా చిన్న వెంకటరమణ గెలుపొందారు. ఆదివారం ఎన్నికల పోలింగ్ నిర్వహించగా భారీ మెజారిటీతో చిన్నం వెంకటరమణ ఎన్నిక నల్లేరుపై నడకలా సాగింది. ముగ్గురు అభ్యర్థులు చిన్నం వెంకటరమణ, బిర్రు లవన్, పెంట సత్యనారాయణ లు అధ్యక్ష పదవికి పోటీ చేస్తూ నామినేషన్ దాఖలు చేయగా రెండు రోజుల ప్రచారం అనంతరం ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నికల అధికారి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్రెడ్డి ఎన్నికలు నిర్వహించారు. భోజన విరామానంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరిగింది. చిన్నం వెంకటరమణ కు 102 ఓట్లు రాగా సమీప అభ్యర్థి బిర్రు లవన్ కు 53 ఓట్లు వచ్చాయి. మూడవ అభ్యర్థి పెంట సత్యనారాయణకు 10 ఓట్లు పోలయ్యాయి. దీంతో చిన్నం వెంకటరమణ 49 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఎన్నికల అధికారి బూరుగు మహేందర్రెడ్డి ప్రకటిస్తూ ధ్రువీకరణ పత్రం అందజేసి ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గెలుపొందిన వెంకట్ రమణ మాట్లాడుతూ పద్మశాలి కులస్తుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని, రాజపేట పట్టణంలోని పద్మశాలి కులస్తుల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తూ అండగా ఉంటానని, అర్హులైన పద్మశాలి కులస్తులకు అందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలన్నీ మంజూరి అయ్యేలా పాటుపడతానని హామీ ఇస్తూ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అంతకుముందు జరిగిన ఎంపికలో డైరెక్టర్ లుగా ఆడెపు రాజు, చుంచు నారాయణ, పొట్టభత్తిని వెంకటేశం, స్వర్గం బాలకిషన్, బిర్రు బాలకిషన్, గొట్టిపాముల సాయి, పెంట రమేష్, బల్ల కృష్ణమూర్తి గర్దాసు శ్రీశైలం లు ఎన్నికయ్యారు. గ్రామపంచాయతీ ఎన్నికలను తలపించేలా రాజపేట పద్మశాలి పట్టణ సంఘం ఎన్నికలు తాత్కాలిక కమిటీ ఆధ్వర్యంలో



జరిగాయి. రాజపేట పట్టణంలో 750 మంది ఓటర్లు ఉండగా 250 మంది పట్టణ అధ్యక్షుని ఎన్నికకు ఓటర్లు ఉండగా 165 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజపేటలో 200 నివాస గృహాలు ఉండగా అన్ని కులాల కంటే పద్మశాలి కులస్తుల నివాస గృహాలు ఓట్లు ఎక్కువగా ఉంటాయి. గతంలో పలుమార్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలు ఓటమి గెలుపులను నిర్ణయించారు. అంతేకాకుండా పలువురు పద్మశాలి కులస్తుల తరపున ప్రజాప్రతినిధులుగా కుల బలంతో గెలిచిన వారు కూడా ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఐక్యంగా ఉండి ఎన్నికలు నిర్వహించుకుందామని కన్న పద్మశాలీ కళలు ఆదివారం రోజు నెరవేరాయి. అధ్యక్షునిగా ఎన్నికైన చిన్నం వెంకటరమణ ను రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, పలు పార్టీల వారు కుల సంఘాల వారు ప్రత్యేకంగా అభినందించారు. చిన్నం వెంకట రమణ అధ్యక్షునిగా ఎన్నిక కావడంతో పద్మశాలి కులస్తులు స్వీట్ల పంపిణీ చేసారు.

## తులసి వనంలో గంజాయి మొక్కలు మొలుస్తున్నాయి.







### కూకటి వేళ్లతో పెకిలించాలి. ఐద్వా రాష్ట్ర జాత సభలో ఐద్వా జాతీయ నాయకురాలు జ్యోతి

భువనగిరి ఏప్రిల్ 20 (తెలంగాణవీణ):-

తెలంగాణ సాయుధ పోరాటం నడిపి నిజాం రజాకార్ ల , దొరల తరిమిన గడ్డపై తులసి వనంలో గంజాయి మొక్కల లాగా మతోన్మాద పార్టీలు పాగా వేయడంకోసం ప్రయత్ని స్తున్నాయని మతోన్మాద పార్టీ లను కూకటివేళ్లతో పెకిలించివేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) జాతీయ నాయకురాలు జ్యోతి గారు మహిళకు ,ప్రజలకు పిలుపునిచ్చారు. మహిళా హక్కుల పరిరక్షణ కోరుతూ ఐద్వా రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర యాత్ర శనివారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా అంబేద్కర్ విగ్రహం నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రిన్స్ చౌరస్తాలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. సభకు ముఖ్య అతిథిగా హాజరైన జ్యోతి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి దేశంలో మహిళలపై లైంగిక వేధింపులు , హింస పెరిగిందని బీజేపీ పాలిత మణిపూర్ రాష్ట్రం నడి బజారులో భారత మతాలను నగ్నంగా ఊరేగించిన ఘటన యావత్ దేశం సిగ్గుతో తలదించుకుందని గుర్తుచేశారు. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో సమాచారం ప్రకారం రోజు 86 మంది మహిళలపై అఘాయత్యాలు జరుగుతున్నాయని, దేశంలో ప్రతి 17 నిమిషాలకు ఒక భారత మాతపై అఘాయిత్యం జరుగుతున్నదని బిజెపి పాలనకు ఈ ఘటనలే నిదర్శనమన్నారు. రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షులు, బిజెపి నాయకులు బ్రీజ్ భూషణ్ సింగ్ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ కనీసం అతనిని బిజెపి మోదీ ప్రభుత్వం శిక్షించ లేదని ఇది బిజెపి నిజస్వరూపమని తెలియ జేశారు.ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అరుణ జ్యోతి , మల్లు లక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కావాలని మనువాద సిద్ధాంత బిజెపి చెప్తుందని కానీ నేడు కాలం మారిందని మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలియజేశారు.మోడీ ప్రభుత్వం మహిళల శ్రమ దోపిడీ కోసం 12 గంటలు లేబర్ కోడ్ ల రూపంలో తీసుకొచ్చారని దీనికి వ్యతిరేకంగా మహిళలు హక్కుల కోసం ఎనిమిది గంటల పని కోసం సావిత్రి బాయిపూలే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత, జిల్లా అధ్యక్షురాలు రామేశ్వరి , జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి లు పాల్గొనగా ఐద్వా జాతాకు సంఘీభావంగా వ్యకాస జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ , రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ , సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , సిఐటియు టౌన్ కార్యదర్శి గంధమల్ల మాతయ్య, యస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు , పియన్ యం జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ , వివిధ సంఘాల నాయకులు సంపూర్ణ మద్దత్తు ప్రకటించారు.ఈ సభలో ఐద్వా జిల్లా కమిటి సభ్యులు మాయ రాణి, దొడ్డి అండాలు, ఆవుల కళమ్మ , యండి రేష్మ తదితరులు పాల్గొన్నారు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written